# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక




## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో **(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
**& చైతన్య గళం** ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.



| సంచిక : 323 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | సోమవారం | 6-1-2025 | వెల : .రూ. 5.00 |
|---|---|---|---|---|---|

# సివిల్స్ అభ్యర్థులకు అండగా ఉంటాం

- సివిల్స్ లో తెలంగాణ వారే ఎక్కువగా ఉండాలి
- ఇప్పుడైతే బీహార్ నుంచి అధిక సంఖ్యలో ఉంటున్నారు
- రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం ఆదుకుంటుంది
- 20 మంది అభ్యర్థులకు లక్ష రూపాయల ఆర్థిక సాయం
- ప్రజా భవన్ లో చెక్కులు అందించిన సీఎం రేవంత్ రెడ్డి
- ఢిల్లీలో వసతి కూడా కల్పిస్తామన్న ఉప ముఖ్యమంత్రి భట్టి

సివిల్స్ లో తెలంగాణ వారే ఎక్కువగా ఉండాలి



**హైదరాబాద్ జనవరి 5(నీలగిరి ఎక్స్ ప్రెస్) :** రాష్ట్రం నుంచి సివిల్స్‌కు సిద్ధపడుతున్న అభ్యర్థులను ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రోత్సహిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మెయిన్స్‌కు ఎంపికైన 20 మంది అభ్యర్థులకు రూ.ఒక లక్ష చొప్పున చెక్కులను సీఎం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

-మిగతా 2 లో



# ఛత్తీస్‌గఢ్‌లో పేలిన తూటా

- అబూజ్‌మడ్‌లో ఎన్‌కౌంటర్
- నలుగురు మావోయిస్టులు, ఒక జవాన్ మృతి

**ఛత్తీస్‌గఢ్**
ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్ చోటు చేసుకున్నది. అబూజ్‌మడ్ ప్రాంతంలో జరిగిన ఎదురుకాల్పుల్లో నలుగురు మావోయిస్టులు, ఒక జవాన్ మృతి చెందారు. చనిపోయిన మావోయిస్టుల వద్ద నుంచి పోలీసులు ఏకే-47 వంటి ఆటోమెటిక్ ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు.

-మిగతా 2 లో



# విద్యకు ప్రాధాన్యత పెరిగేనా?

- 15 శాతం నిధులు కేటాయిస్తామన్న కాంగ్రెస్
- 7.31 శాతం నిధులతోనే సరిపెట్టిన ప్రభుత్వం
- వచ్చే బడ్జెట్‌లోనైనా హామీ నెరవేరుతుందా..?
- తక్కువ సమయంలో డీఎస్సీ ద్వారా టీచర్ల భర్తీ
- ప్రభుత్వ బడులకు ఉచిత విద్యుత్
- సమీకృత గురుకులాలకు సర్కారు శ్రీకారం

**హైదరాబాద్‌జనవరి 5(నీలగిరి ఎక్స్ ప్రెస్) :** విద్యారంగానికి ప్రాధాన్యత ఇస్తున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్తున్నది. విద్యారంగానికి 15 శాతం నిధులను కేటాయిస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించింది.

-మిగతా 2 లో



# ఢిల్లీలో సంక్షేమం ఆగదు

నమో భారత్ ప్రారంభించిన అనంతరం సభలో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ :**
నమో భారత్ రైళ్లుగా పేర్కొనే రాపిడ్ రైల్ ట్రాన్సిట్ సిస్టమ్ (ఆర్ఆర్‌టిఎస్)లో ఢిల్లీ సెక్షన్ కారిడార్‌ను ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆదివారం ప్రారంభించారు. 13 కిలోమీటర్లు పొడవైన ఈ సెక్షన్ న్యూఢిల్లీలోని న్యూ అశోక్ నగర్ నుంచి ఉత్తరప్రదేశ్ లోని సాహిబాబాద్ వరకూ నిర్మించారు. నమో భారత్‌ను ప్రారంభించిన తరువాత

-మిగతా 2 లో

# రైతు భరోసాపై అన్నీ అబద్ధాలే

- ఏడాదిలో రూ.1.30 లక్షల కోట్లు అప్పు చేసిన రేవంత్ సర్కార్
- గ్రామాల్లో కాంగ్రెస్ నేతల్ని నిలదీయండి
- నేడు మండల, జిల్లా స్థాయిల్లో ఆందోళనలు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడి



**హైదరాబాద్‌జనవరి 5(నీలగిరి ఎక్స్ ప్రెస్) :** రాష్ట్ర రైతాంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నిట్టనిలువునా మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కే తారకరామారావు (కేటీఆర్) అన్నారు. రైతు భరోసా పేరుతో సంవత్సరానికి రూ.15వేలు ఇస్తామని ఎన్నికల్లో వాగ్దానం చేసి, ఇప్పుడు సవాలక్ష షరతులతో దాన్ని రూ.12వేలకే పరిమితం చేశారని విమర్శించారు. దీనికి నిరసనగా సోమవారం రాష్ట్రంలోని అన్ని జిల్లా, మండల, నియోజకవర్గ కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని పార్టీ కేడర్‌కు

-మిగతా 2 లో

# నేడు కేటీఆర్ విచారణ ఏసీబీ అస్త్రాలు సిద్ధం

**హైదరాబాద్ జనవరి 5(నీలగిరి ఎక్స్ ప్రెస్)** రాష్ట్రంలోనే సంచలనం రేపిన ఫార్ములా-ఈ కార్ రేసింగ్ వ్యవహారంలో చోటు చేసుకున్న అవకతవకలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను విచారించటానికి ఏసీబీ తమ అస్త్రాలు సిద్ధం చేసుకున్నది. ఈ కేసుకు సంబంధించి సోమవారం తమ ఎదుట విచారణకు హాజరు కావాలని కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు ఇచ్చిన విషయం విదితమే. ఏసీబీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లో కేటీఆర్ మొదటి ప్రధాన నిందితుడిగా, సీనియర్ ఐఏఎస్ అరవింద్ కుమార్ రెండో నిందితుడిగా,

-మిగతా 2 లో



# 11 నుంచి స్కూళ్లు, కాలేజీలకు సంక్రాంతి సెలవులు

**హైదరాబాద్ జనవరి 5(నీలగిరి ఎక్స్ ప్రెస్) :** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రయివేటు, ఎయిడెడ్ పాఠశాలలు, జూనియర్ కాలేజీలకు ఈనెల 11 నుంచి సంక్రాంతి పండుగ సెలవులను ప్రభుత్వం ప్రకటించింది. అకడమిక్ క్యాలెండర్‌లో ఈనెల 13 నుంచి 17 వరకు పాఠశాలలకు సంక్రాంతి సెలవులు ఇవ్వాలని విద్యాశాఖ నిర్ణయించింది. అయితే ఈనెల 11న రెండో శనివారం, 12న ఆదివారం కావడంతో అదనంగా రెండు రోజులు సెలవులొచ్చాయి. దీంతో ఈనెల 11 నుంచి 17 వరకు ఏడురోజులపాటు పాఠశాలలకు సంక్రాంతి సెలవులు ఇవ్వాలని విద్యాశాఖ నిర్ణయించింది. ఈనెల 11 నుంచి 16 వరకు ఆరురోజులపాటు జూనియర్ కాలేజీలకు సంక్రాంతి సెవలుంటాయి. ఈనెల 18న పాఠశాలలు, 17న జూనియర్ కాలేజీల్లో తిరిగి తరగతులు ప్రారంభమవుతాయి.

-మిగతా 2 లో



# సివిల్స్ అభ్యర్థులకు అండగా ఉంటాం..

(మొదటి తరువాయి)

సివిల్స్‌కు ప్రస్తుతం బీహార్ నుంచి ఎక్కువ మంది ఎంపికవుతున్నారని చెప్పారు. మన రాష్ట్రం నుంచి ఎక్కువ మంది ఎంపికయ్యారని చెప్పుకునే స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అందుకే వారికి రూ.ఒక లక్ష ఆర్థిక సాయం అందిస్తున్నామనీ, దీన్ని సాయంగా కాకుండా ప్రోత్సాహంగా భావించాలని కోరారు. సివిల్స్‌లో మన రాష్ట్ర అభ్యర్థులు ఎక్కువ మంది రాణించాలనేదే ప్రభుత్వ ఉద్దేశమని స్పష్టం చేశారు. ఇంటర్వ్యూకు వెళ్లే ప్రతి ఒక్కరూ ఎంపిక కావాలని ముఖ్యమంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. కష్టంతో పాటు అంకితభావం ఉంటే విజయం వరిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ ఏడాది మార్చి 31లోగా 563 గ్రూప్ 1 ఉద్యోగాలను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకున్నట్టు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గత పదేళ్లు ఉద్యోగాల భర్తీలేక నిరుద్యోగులు నష్టపోతే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే దేశానికే తెలంగాణ ఆదర్శ రాష్ట్రంగా నిలిచేలా మొదటి ఏడాదిలోనే 55,143 ఉద్యోగ నియామకాలు చేపట్టినట్టు ఆయన గుర్తుచేశారు. 14 ఏళ్లుగా గ్రూప్ 1 పరీక్ష నిర్వహించకుంటే, అన్ని అడ్డంకులను, కుట్రలను అధిగమించి పరీక్షలు నిర్వహించినట్టు తెలిపారు. జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాలు భర్తీ చేసేందుకు అన్ని రకాల చర్యలు చేపడుతున్నట్టు వెల్లడించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క మాట్లాడుతూ సివిల్ ఇంటర్వ్యూకు ఎంపికైన 20 మంది అభ్యర్థులు తుది పరీక్షల్లో విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఇంటర్వ్యూ సమయంలో ఢిల్లీలో వసతి కల్పిస్తామని హామీ ఇచ్చారు. యువతను సివిల్స్ వైపు మళ్లించేందుకే దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సింగరేణి పక్షాన ప్రత్యేక కార్యక్రమం తీసుకున్నట్టు తెలిపారు. అందివచ్చిన అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సింగరేణిని దేశవ్యాప్తంగా విస్తరిస్తామని భట్టి తెలిపారు. సింగరేణి ప్రాంతంలో గనులు తవ్వి వదిలివేసిన ప్రాంతాలు, ఖాళీగా ఉన్న స్థలాల్లో సోలార్, పంప్డ్ స్టోరేజ్ వంటి పద్ధతుల్లో గ్రీన్ పవర్ ఉత్పత్తి చేస్తామన్నారు. ప్రపంచవ్యాప్తంగా గ్రీన్ పవర్ వైపు మళ్లుతూ బొగ్గుపై ఆధారపడే పరిస్థితి తగ్గుతున్న నేపథ్యంలో గనులు మూతపడే అవకాశముందని భట్టి తెలిపారు. ఈ నేపథ్యంలో ముందుచూపుతో సింగరేణిని మైనింగ్ రంగంలో దేశంలో విస్తరించే ఆలోచనలో ప్రభుత్వముందని వెల్లడించారు. దేశవ్యాప్తంగా నిపుణులను ఆహ్వానించి సలహాలు, సూచనలు స్వీకరించనున్నట్టు చెప్పారు. లిథియం, గ్రానైట్ తదితర గనుల తవ్వకాల వైపు సింగరేణిని తీర్చదిద్దబోతున్నట్టు వివరించారు. గత పాలకులు వారి వ్యక్తిగత, రాజకీయ అవసరాలకు వాడుకుంటే తాము సింగరేణిని ప్రసిద్ధ సంస్థగా నిలబెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. కార్మికుల పిల్లల విద్య కోసం రూ.200 కోట్లకు తగ్గకుండా ప్రతి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు నిర్మిస్తున్నట్టు తెలిపారు. చనిపోయిన కార్మికుల కుటుంబాలకు రూ.ఒక కోటి రూపాయలకు పైగా ఉచిత ప్రమాద బీమా అందిస్తున్నామని చెప్పారు. సింగరేణిని కార్మికులు తమ సంస్థ అనుకుంటే మంచి ఫలితాలు సాధిస్తామని సూచించారు. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, హర్కర వేణుగోపాల్, ఎమ్మెల్యేలు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, సింగరేణి సీఎండీ బలరాం, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# విద్యకు ప్రాధాన్యత పెరిగేనా?

(మొదటి తరువాయి)

కానీ ఆచరణలో మాత్రం 2024-25లో బడ్జెట్‌లో విద్యారంగానికి రూ.21,292 (7.31 శాతం) కోట్లు మాత్రమే కేటాయించింది. బీఆర్ఎస్ ప్రభుత్వం ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో విద్యకు రూ.21,389 (7.75 శాతం) కోట్లు ప్రతిపాదించింది. అంటే బీఆర్ఎస్ కంటే కాంగ్రెస్ ప్రభుత్వం 0.44 శాతం నిధులను తగ్గించడం గమనార్హం. అంకెల్లో చూసినా బీఆర్ఎస్ కంటే కాంగ్రెస్ ప్రభుత్వం రూ.97 కోట్లు తగ్గించింది. 2023-24 బడ్జెట్‌లో విద్యకు రూ.19,051.25 (6.56 శాతం) కోట్లు కేటాయించింది. అంటే 2023-24 ఆర్థిక సంవత్సరం కంటే 2024-25 బడ్జెట్‌లో రూ.2,241 కోట్లు అదనంగా ప్రతిపాదించింది. కొఠారి కమిషన్ సిఫారసుల ప్రకారం విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్‌లో 30 శాతం నిధులు కేటాయించాలి. కాంగ్రెస్ హామీ ఇచ్చినట్టుగా 15 శాతం నిధులైనా ప్రస్తుతానికి కేటాయించాలి. కానీ అందులో సగం కూడా కేటాయించకపోవడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మొత్తం బడ్జెట్‌లో విద్యకు 15 శాతం అయితే రూ.43,673.85 కోట్లు, 10 శాతం అయితే రూ.29,115.9 కోట్లు కేటాయించాలి. రాబోయే 2025-26 బడ్జెట్‌లోనైనా కాంగ్రెస్ ఇచ్చిన హామీ ప్రకారం 15 శాతం నిధులను విద్యారంగానికి కేటాయిస్తుందేమో చూడాలి. ప్రతి మండలానికి అధునాతనమైన సౌకర్యాలతో, అంతర్జాతీయ ప్రమాణాలతో తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ప్రకటించింది. ఈ బడ్జెట్‌లో అందుకోసం రూ.500 కోట్లు ప్రతిపాదించింది. ఇప్పటి వరకు దాని అమలు కోసం ఎలాంటి కార్యాచరణను చేపట్టలేదు.

## నేడు కేటీఆర్ విచారణ

# ఏసీబీ అస్త్రాలు సిద్ధం

(మొదటి తరువాయి)

హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి మూడో ముద్దాయిగా ఉన్నారు. కాగా, ఫార్ములా-ఈ కార్ రేసుకు సంబంధించి ఫిర్యాదు చేసిన హెచ్ఎండీఏ ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిషోర్ ఇచ్చిన ఫిర్యాదుకు సంబంధించి ఆయనను ఏడు గంటల పాటు ఏసీబీ అధికారులు విచారించి, వాంగ్మూలాన్ని నమోదు చేశారు. ఈయనిచ్చిన వాంగ్మూలం ఆధారంగా కేటీఆర్‌ను విచారించటానికి ఏసీబీ అధికారులు రంగం సిద్ధం చేసుకున్నారని తెలిసింది. ముఖ్యంగా, ఫార్ములా-ఈ కార్ రేసింగ్ నిర్వహణకు సంబంధించి లండన్‌కు చెందిన ఎఫ్ఈఓ కంపెనీకి రూ.54.88 కోట్లను ఎవరి అనుమతితో బదిలీ చేశారు? అనే ప్రధాన ప్రశ్న మొదలుకొని ఫిర్యాదులో పేర్కొన్న పలు అంశాలకు సంబంధించి కేటీఆర్‌ను విచారించనున్నారని సమాచారం. ఈ కేసుకు సంబంధించి హైకోర్టులో కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్‌పై న్యాయమూర్తి తన తీర్పును రిజర్వ్ చేసిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో కేటీఆర్‌ను ఏసీబీ విచారించే కోణాలపై సర్వత్రా ఆసక్తి నెలకొన్నది. మరోవైపు, ఏసీబీ విచారణకు అసలు కేటీఆర్ వస్తారా? లేదా? అనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఇంకోవైపు, 7న ఇదే కేసుకు సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారుల ఎదుట కేటీఆర్ హాజరు కావాల్సి ఉన్నది.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి



చారగొండ, జనవరి 5(నీలగిరి ఎక్స్ ప్రెస్) :
నాగర్ కర్నూల్ జిల్లా చారకొండ మండల పరిధిలోని జడ్చర్ల-కోదాడ జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.
ఈ ప్రమాదంలో కారు, ట్రాక్టర్లు ఢీకొన్నాయి, ఫలితంగా ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. మృతులను స్థానికులు గణేష్ (30) మరియు రామకోటి (25) గా గుర్తించారు.

# ఈ-బస్సులతో ఆర్టీసీకి ముప్పు

- కేంద్ర ప్రభుత్వ భారీ సబ్సిడీ ప్రయివేటు సంస్థలకు మాత్రమే..
- డ్రైవర్లు, మెకానిక్‌ల పరిస్థితి అగమ్యగోచరం..
- కొనసాగుతున్న సిబ్బంది సర్దుబాటు ప్రక్రియ
- ఆర్టీసీలో 2030 నాటికి పూర్తిగా- బస్సులు



వరంగల్
విద్యుత్ బస్సులను (ఈ-బస్సులు) ఆర్టీసీలో ప్రవేశపెట్టడం వల్ల ఆర్టీసీ ప్రయివేటు సంస్థగా మారే ప్రమాదముందని కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇప్పటికే కాలుష్య నివారణ పేరుతో ఈ-డ్రైవ్ పథకాన్ని అమలు చేస్తోంది. ఈ పథకంలో భాగంగా ఈ-బస్సులను రంగంలోకి దింపింది. డీజిల్ బస్సుల వల్ల శబ్ధకాలుష్యంతోపాటు వాయుకాలుష్యం అధికమవుతుందని, దీన్ని నివారించడంలో భాగంగానే ఈ-బస్సులను ప్రవేశపెడుతున్నట్టు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ విధాన పత్రంలో పేర్కొన్నాయి. ఇది చదవడానికి, చూడడానికి బాగానే ఉన్నా, ఈ-బస్సుల తయారీ, ఆపరేటింగ్ చేయడం వంటి వాటిని ప్రయివేటు కంపెనీలకు కేంద్రం అప్పగించడంతో పాటు వాటికే భారీ సబ్సిడీలను ఇస్తోంది. ఇది ప్రభుత్వ రంగంలోని ఆర్టీసీ వంటి సంస్థలకు కాకుండా, ప్రయివేటు సంస్థలకు ఇవ్వడమంటే ప్రయివేటీకరణను ప్రోత్సహించడమేనన్నది అర్థమవుతోంది. రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని ఆర్టీసీ వంటి సంస్థలను ప్రయివేటుపరం చేయడమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యంగా కనిపిస్తోందని ఆర్టీసీ ఉద్యోగ సంఘాలు అంటున్నాయి.
ఆర్టీసీలో ఒక్క బస్సుకు ఆరుగురు సిబ్బంది అవసరం. 1:6 నిష్పత్తిలో నియామకాలను చేపట్టేవారు. విద్యుత్ బస్సులు రంగ ప్రవేశం చేస్తే ఈ నియామకాలు పూర్తిగా నిలిపివేసే అవకాశముంది. విద్యుత్ బస్సుల రంగ ప్రవేశంతో 1:1 సిబ్బంది మాత్రమే ఉండే అవకాశముంది. ఈ-బస్సులకు 1 కిలోవాట్‌కు రూ.10 వేల సబ్సిడీని కేంద్రం ఇస్తుంది. ఇదే సబ్సిడీని ప్రభుత్వరంగంలోని ఆర్టీసీ కార్పొరేషన్‌లకు ఇస్తే ఎంతో లాభదాయకంగా ఉండేదని కార్మికులు అంటున్నారు. 2030 నాటికి రాష్ట్రంలో 9,300 డీజిల్ బస్సుల స్థానంలో విద్యుత్ బస్సులను నడపడానికి రంగం సిద్ధమైంది. రాష్ట్రంలో ఇప్పటికే 190 విద్యుత్ బస్సులు తిరుగుతున్నాయి. హైదరాబాద్‌లోనే 115 విద్యుత్ బస్సులు తిరుగుతున్నాయి. ఈ ఏడాది హైదరాబాద్‌లో 1000 విద్యుత్ బస్సులు, 2026 నాటికి మొత్తం 2,800 విద్యుత్ బస్సులు తీసుకురావడానికి రంగం సిద్ధమైంది.

# ఛత్తీస్‌గఢ్‌లో పేలిన తూటా

(మొదటి తరువాయి)

అబూజ్‌మడ్ ప్రాంతం మావోయిస్టులకు ఒక కంచుకోట. బస్తర్ ప్రాంతంలోని నారాయణ్‌పూర్‌లో ఈ ప్రాంతమున్నది. గతేడాది కూడా ఇక్కడ ఎన్‌కౌంటర్ చోటు చేసుకున్నది. మావోయిస్టులున్నారన్న సమాచారం అందటంతో నారాయణ్‌పూర్, దంతెవాడ, జగదల్‌పూర్, కొండగావ్ నుంచి డీఆర్‌జీ బృందాలు, ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ టీమ్‌లు జాయింట్ ఆపరేషన్‌ను జరిపాయని బస్తర్ రేంజ్ ఐజీ పి. సుందర్‌రాజ్ తెలిపారు. శనివారం సాయంత్రం ఈ ఎన్‌కౌంటర్ చోటు చేసుకున్నది. ఇది కొన్ని గంటల పాటు సాగింది. కాల్పులు ఆగిన వెంటనే సెర్చ్ ఆపరేషన్‌ను భద్రతా బలగాలు జరిపాయి. చనిపోయిన నలుగురు మావోయిస్టులు పీపుల్స్ లిబరేషన్ గోరిల్లా ఆర్మీ (పీజీఎల్ఏ) యూనిఫాం ధరించి ఉన్నారు. మృతదేహాల, అక్కడున్న ఆయుధాలను భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నాయి. ఎదురుకాల్పుల్లో డీఆర్‌జీ కానిస్టేబుల్ సన్నూ కరం ప్రాణాలు వదిలారు. ఈ ఎన్‌కౌంటర్ ఛత్తీస్‌గఢ్‌లో ఈ ఏడాది మొదటిది కావటం గమనార్హం.

# రైతు భరోసాపై అన్నీ అబద్ధాలే..



(మొదటి తరువాయి)

పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అంటేనే అబద్ధాల చరిత్ర అని సీఎం రేవంత్‌రెడ్డి మరోసారి నిరూపించారనీ, రైతు భరోసా అబద్ధాలపై ఆపార్టీ జాతీయ నాయకుడు రాహూల్‌గాంధీ సమాధానం చెప్పాలని నిలదీశారు. ఆదివారంనాడిక్కడి తెలంగాణ భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతు రుణమాఫీపై కూడా ఇలాగే అబద్ధాలు చెప్పారనీ, జనవరి 26 నుంచి రైతుభరోసా అబద్ధానికి చట్టబద్ధత కల్పిస్తున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణ రైతాంగం కాంగ్రెస్ చేసిన ఈ ద్రోహాన్ని క్షమించదని హెచ్చరించారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇచ్చిన మాట తప్పడమేనా అని ప్రశ్నించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే ఉద్యోగుల పరిస్థితులు బాగుండేవంటూ సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణను కించపరిచారని ఆక్షేపించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఉద్యోగులకు పీఆర్సీ, డీఏ ఇచ్చింది బీఆర్ఎస్ పార్టీనే అని తెలిపారు. రాష్ట్రానికి ఆర్థిక ఇంజన్‌గా ఉన్న హైదరాబాదులో హైడ్రా, మూసీ పేరుతో ప్రజల్ని భయభ్రాంతులకు గురిచేయడంతో రియల్ ఎస్టేట్ పడిపోయిందని చెప్పారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే రూ. 1.38 లక్షల కోట్ల అప్పు చేశారనీ. తాము రూ.5,943 కోట్ల రెవిన్యూ మిగులుతో రాష్ట్రాన్ని అప్పగించామని వివరించారు. హార్టికల్చర్ రైతులకు రైతు భరోసాపై స్పష్టత ఇవ్వలేదనీ, ఉద్యోగులకు భూమితో సంబంధం లేకుండా చేస్తున్నారని ఆరోపించారు.

# ఢిల్లీలో సంక్షేమం ఆగదు



(మొదటి తరువాయి)

సాహిబాబాద్‌లోని ఆర్ఆర్‌టిఎస్ స్టేషన్ నుంచి న్యూ అశోక్ నగర్ ఆర్ఆర్‌టిఎస్ స్టేషన్ వరకూ రైళ్లలో ప్రయాణీకులు, విద్యార్థులతో కలిసి మోడీ ప్రయాణించారు. ఢిల్లీ మెట్రో ఫేజ్ 4లో తొలి సెక్షన్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదివారం ప్రారంభించారు. జనక్‌పురి వెస్ట్ నుంచి కృష్ణ పార్క్ వరకూ ఈ సెక్షన్ నిర్మించారు. తాజా సెక్షన్‌తో ఢిల్లీ మెట్రో మొత్తం పొడవు 394.448 కి.మీలకు చేరుకుంది. ఢిల్లీలో బిజెపి అధికారంలోకి వస్తే ఇక్కడ జరుగుతున్న సంక్షేమ పథకాలు ఆగవని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేర్కొన్నారు. ఆదివారం రోహిణి ప్రాంతంలో జరిగిన ర్యాలీలో ప్రధాని మోడీ ప్రసంగించారు. ఇక్కడ బిజెపి అధికారంలోకి వస్తే ప్రజా సంక్షేమ పథకాలు ఏవీ నిలిపివేయమని ప్రధాని తెలిపారు. అంటే ఆప్ పాలనలో సంక్షేమ చర్యలు బాగున్నాయని ప్రధాని పరోక్షంగా అంగీకరించినట్లేనని పరిశీలకులు అనుకుంటున్నారు.

## తెలుగు పంచాంగం 6/1/2025, సోమవారం

సమయ సమాచారం:
సూర్యోదయం: ఉదయం 6:50
సూర్యాస్తమయం: సాయంత్రం 5:52
తిథి:
శుక్ల పక్ష సప్తమి
ప్రారంభం: జనవరి 5 ఉదయం 4:36
ముగింపు: జనవరి 6 ఉదయం 5:06
నక్షత్రం:
పూర్వాభాద్రపదం
ప్రారంభం: జనవరి 5 ఉదయం 12:47
ముగింపు: జనవరి 6 ఉదయం 1:25
శుభ సమయాలు:
అమృతకాలం: మధ్యాహ్నం 2:10 నుండి 3:45 వరకు
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:58 నుండి 12:42 వరకు
అశుభ సమయాలు:
రాహుకాలం: ఉదయం 7:30 నుండి 8:52 వరకు
యమగండం: ఉదయం 10:14 నుండి 11:37 వరకు
దుర్ముహూర్తం:
ఉదయం 8:29 నుండి 9:11 వరకు
మధ్యాహ్నం 2:50 నుండి 3:32 వరకు
వర్జ్యం: మధ్యాహ్నం 12:50 నుండి 2:24 వరకు

పండితుల సూచన:
సోమవారం రోజున పరమశివుని పూజకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. శివలింగానికి అభిషేకం, బిల్వపత్రాలు సమర్పణ, మరియు ఉపవాసం ద్వారా భక్తులు శివకృపను పొందవచ్చు.

## ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ మరియు ఇరుముడి పూజా మహోత్సవం



మహేశ్వరం, జనవరి 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
మహేశ్వరం మండల సిరిగిరి పురం గ్రామంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ మరియు ఇరుముడి పూజా మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ పాల్గొన్నారు. చిట్టే అంజయ్య గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో అయ్యప్ప స్వాములకు నిర్మించిన నూతన సన్నిధానాన్ని శ్రీరాములు ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ, హరిహర సుతుడు అయ్యప్ప స్వామి ఆపదలను తీర్చే దైవమని, ఆయనను కొలవడం ద్వారా ఆపదలు తొలగి అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలు చేకూరతాయని అన్నారు. మండల దీక్షను ముగించుకుని శబరిమలై బయలుదేరుతున్న అయ్యప్ప స్వాములు క్షేమంగా వెళ్లి రావాలని ఆకాంక్షించారు. అదేవిధంగా, సిరిగిరి పురం గ్రామంలో వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తున్న మాజీ సర్పంచ్ కాసుల సురేష్ సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాసుల సురేష్, పాండు, అనిల్ గౌడ్, తడకల నవీన్, పర్వతాలు, మహేందర్, చెన్నయ్య, బాల్ రాజ్, నరేష్, అలివేలు, మనోహర్, చిట్టే వెంకటేష్, కాసుల వెంకటేష్, లక్ష్మయ్య, శ్రీధర్, కరుణాకర్ మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జైపాల్ రెడ్డి పేరు పెట్టడం కల్వకుర్తి ప్రాంతానికి గర్వకారణం



ఆమనగల్లు, జనవరి 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు స్వర్గీయ జైపాల్ రెడ్డి పేరు పెట్టడం కల్వకుర్తి ప్రాంతానికి గర్వకారణంగా మారింది. నాలుగు జిల్లాలను సస్యశ్యామలంగా మార్చే ఈ ప్రాజెక్టు, వ్యవసాయ రంగం మరియు త్రాగునీరు సమస్యలను పరిష్కరించడానికి ముఖ్య పాత్ర పోషించనుంది. ఈ సందర్భంగా, కల్వకుర్తి బిడ్డ, ఉత్తమ పార్లమెంటురియన్, ప్రజాస్వామ్యవాది మరియు కాంగ్రెస్ నాయకుడు జైపాల్ రెడ్డిని గుర్తిస్తూ, ప్రాజెక్టుకు ఆయన పేరు పెట్టడం తెలంగాణ ప్రభుత్వ క్యాబినెట్ ఏకగ్రీవ తీర్మానం చేయడం ప్రత్యేకం. మాజీ జెడ్పిటిసి శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఈ నిర్ణయం కల్వకుర్తి ప్రజలకు గర్వకారణమని, మరియు జైపాల్ రెడ్డి కి గౌరవాన్ని తీసుకువస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మరియు మంత్రులకు కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచకుంటే సమ్మె




ఆమనగల్, జనవరి 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచకుంటే నిరవధిక సమ్మె చేపడతామని తెలంగాణ మున్సిపల్ యూనియన్ ప్రభుత్వంను హెచ్చరించింది. యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు, ఆమనగల్ మున్సిపల్ కార్యాలయం ముందు కార్మికులతో కలిసి దీక్షకు మద్దతు ఇచ్చారు. సిపిఎం పార్టీ ఏరియా కన్వీనర్ పిప్పళ్ళ శివశంకర్ మాట్లాడుతూ, ఔట్సోర్సింగ్, ఎన్ఎమ్ఆర్, ఫిక్స్ ఢ్ ఫే తదితర పద్ధతుల్లో పనిచేస్తున్న మున్సిపల్ సిబ్బందినందరినీ పర్మినెంట్ చేయాలని, రెండవ పిఆర్సి లో కనీస వేతనం రూ. 26,000/- లుగా నిర్ణయించాలని, ఆలోపు ఆంధ్ర ప్రదేశ్‌లో ఇస్తున్నట్లుగా రూ. 21,000/- ల వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులకు ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేసి ఈఎస్ఐ, పీఎఫ్‌లలో జరుగుతున్న అవకతవకలను నివారించాలని, వారాంతపు సెలవులు మరియు జాతీయ సెలవులు వర్తింపజేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నూతన కార్మికులకు జీవో ప్రకారం వేతనాలు అమలు చేయాలని, వయస్సు పైబడిన, అనారోగ్యానికి గురైన, చనిపోయిన కార్మికుల స్థానంలో వారి వారసులకే ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. పై సమస్యల పరిష్కారం కోసం, 48 గంటల దీక్షలు నిర్వహించి, జనవరి 6న కలెక్టరేట్ ముట్టడికి సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఏరియా కన్వీనర్ జిల్లెల్ల పెంటయ్య, ఆమనగల్ మున్సిపల్ నాయకులు హంసమ్మ, రవి, గోపి, విజయ్, జంగమ్మ, సుధాకర్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## దినకర్మ కార్యక్రమానికి హాజరైన సుంకిరెడ్డి





తలకొండపల్లి, జనవరి 5 (నీలగిరి ఎక్స్ ప్రెస్)
తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి సోదరుడు కీ.శే. నరేందర్ రెడ్డి ద్వాదశ దినకర్మ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ మరియు టాస్క్ సివోవో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి హాజరై, కీ.శే. డోకూరి నరేందర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డితో పాటు, మాజీ సర్పంచులు వెంకట్రాం రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, నరేందర్ గౌడ్, రచ్చ శ్రీరాములు, మాజీ అధ్యక్షులు మండ్లి రాములు, శ్రీనివాస్ రెడ్డి, యువజన నాయకులు రాజశేఖర్, ఇమ్రాన్ బాబా, సీనియర్ నాయకులు లక్ష్మణ్ నాయక్, దాస్ నాయక్, బాలు నాయక్, విజయ్ లతో పాటు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ యాడ్ పరిశీలించిన దేశినేని పండితు రావు

కల్వకుర్తి, జనవరి 5 (నీలగిరి ఎక్స్ ప్రెస్)
కల్వకుర్తి పట్టణంలో ఈరోజు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మరియు టెలికం సమన్వయ కమిటీ మెంబర్ దేశినేన పండితు రావు కల్వకుర్తి మార్కెట్ యార్డ్ లో పర్యటించి, రైతులు తెచ్చిన వేరుశనగ కనుగొను సందర్శించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరిన దేశినేన పండితు రావు, రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల కట్టుబడి ఉందని, రైతులను ప్రగతి పథంలో నడిపించేందుకు సీఎం దిశా నిర్దేశం చేసినట్లు పేర్కొన్నారు. కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీని అభివృద్ధి పథంలో నడిపిస్తూ, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, ఎల్లప్పుడూ రైతుల పట్ల అప్రమత్తంగా ఉంటానని తెలియజేశారు. నాణ్యమైన ధాన్యాన్ని రైతులకు గిట్టుబాటు ధర రావడంలో సహాయపడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు శ్రీధర్, విజయభాస్కర్, సెక్రటరీ భగవంత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యానగర్ కాలనీలో మౌలిక వసతుల సమస్యలు,ఎమ్మెల్యేకు వినతిపత్రం



ఆమనగల్లు, జనవరి 5 (నీలగిరి ఎక్స్ ప్రెస్)
విద్యానగర్ కాలనీ సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు, అధ్యక్షుడు పాషా ఆధ్వర్యంలో, ఆదివారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కలసి, కాలనీలో మౌలిక వసతుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. విద్యానగర్ కాలనీలో కరెంట్ లో-ఓల్టేజ్ సమస్యలు తీవ్రంగా ఉండటంతో బోర్ మోటార్లు, వాషింగ్ మిషన్లు, ఫ్రీజ్‌లు తదితర గృహోపకరణాలు తరచూ కాలిపోతున్నాయని, దీనికి రెండు ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు చేయాలని వినతిపత్రం ద్వారా తెలియజేశారు. కాలనీలో నీటి సమస్య తీవ్రంగా ఉండటంతో కృష్ణ వాటర్ పైప్ లైన్ త్వరితగతిన ఏర్పాటు చేయాలని, ఓవర్‌హెడ్ ట్యాంక్, సిసి రోడ్లు, వీధి దీపాలు, అండర్‌గ్రౌండ్ మురుగు కాలువలు, చెత్త డంపింగ్ యార్డ్ మరియు కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్, సెక్రటరీ జంగయ్య, కార్యవర్గ సభ్యులు అల్లాజీ గౌడ్, గుజ్జరి నర్సింహా, విడియాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జైపాల్ రెడ్డి పేరు పెట్టడం కల్వకుర్తికి గర్వకారణం

### – టీపీసీసీ సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్ గౌడ్



కల్వకుర్తి, జనవరి 5 (నీలగిరి ఎక్స్ ప్రెస్)
కల్వకుర్తి ముద్దు బిడ్డ, ఉత్తమ పార్లమెంటురియన్ స్వర్గీయ జైపాల్ రెడ్డి పేరును నాలుగు జిల్లాలను పూర్తిస్థాయిలో సస్యశ్యామలంగా మార్చే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు పెట్టడం కల్వకుర్తి ప్రాంతానికి గర్వకారణంగా మారింది. ఈ ప్రాజెక్టు వ్యవసాయ రంగంలో మరియు త్రాగునీరు సమస్యలను తీర్చే విధంగా రూపొందించబడింది. తెలంగాణ రాష్ట్రం సాధకుడు, ప్రజాస్వామ్యవాది, లౌకికవాది మరియు ప్రజల మనిషిగా పిలువబడే కాంగ్రెస్ నాయకుడు జైపాల్ రెడ్డి పేరు ప్రాజెక్టుకు పెట్టడం ద్వారా ఆయనను గుర్తించే విధంగా తెలంగాణ ప్రభుత్వ క్యాబినెట్ ఏకగ్రీవ తీర్మానం చేసింది. ఈ సందర్భంగా, టీపీసీసీ సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, ఈ నిర్ణయం సంతోషించదగ్గ విషయమని, ఇందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మరియు మంత్రులకు, ఎమ్మెల్యేలకు కాంగ్రెస్ పార్టీ తరఫున, కల్వకుర్తి ప్రజానీకం తరుపున, జైపాల్ రెడ్డి అభిమానుల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## నాగార్జున సాగర్‌లో గిరిజన సాధికారిత శిక్షణ కార్యక్రమం



నాగార్జున సాగర్, జనవరి 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
ఈ నెల 5 నుండి 11 వరకు గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ ట్రైక-ట్రైబల్ వేల్ఫర్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో 7 రోజుల గిరిజన సాధికారిత శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నారు. కల్వకుర్తి తాలూకా నుండి ఎస్టీ సెల్ రాష్ట్ర నాయకుడు వడిత్యవత్ కృష్ణ నాయక్ ఈ ట్రైబల్ ఎంపవర్‌మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ కార్యక్రమానికి హాజరయ్యారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బెల్లయ్య నాయక్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఇంచార్జ్ దీప్ దాస్ గుప్త, సిడబ్ల్యూసి మెంబర్ సచిన్ రావు, ఏఐసీసీ కార్యదర్శి కొప్పుల రాజు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్ పర్సన్‌కు ఘన సన్మానం



కడ్తాల్, జనవరి 5 (నీలగిరి ఎక్స్ ప్రెస్)
కడ్తాల్ మండలం టాకురాజుగూడ తండాకు చెందిన కాంగ్రెస్ నాయకులు, ఆమనగల్లు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత నర్సింహా ముదిరాజ్‌ను హైదరాబాద్‌లో మార్కెట్ చైర్మన్ ఇంటి వద్ద ఘనంగా సన్మానించారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఈ కార్యక్రమంలో డిసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు బీమా నాయక్, జగన్ నాయక్, బాలు నాయక్, బీమ్లా, లాలూ, బలరాం, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి హాజరైన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### ఆర్యవైశ్య మహా సభ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా నిమతులైన గందే సురేష్ గుప్తాను సన్మానించిన ఎమ్మెల్యే



హైదరాబాద్, జనవరి 5(నీలగిరి ఎక్స్ ప్రెస్)
హైదరాబాద్ లోని చంపాపేట్ లో రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహా సభ, మహిళ సభ, యువజన సంఘం, వాసవి సేవా దళ రాజకీయ కమిటీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం మహోత్సవము కార్యక్రమానికి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా షాద్ నగర్ పట్టణానికి చెందిన గందే సురేష్ గుప్తా ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, శంషా బాద్ గణేష్ గుప్తా, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు చెంది తిరుపతిరెడ్డి, జగదీశ్వర్, కల్వ యాదగిరి, ఉప్పల శ్రీనివాస్, యంసాని శ్రీనివాస్, రాహుల్ , దోమ నరసింహ,నీల రవీందర్,తదితరులు పాల్గొన్నారు.

## సిజిఆర్ ఆత్మీయ కుటుంబ సమ్మేళనం






కడ్తాల్, జనవరి 5(నీలగిరి ఎక్స్ ప్రెస్)
కౌన్సిలర్ ఫర్ గ్రీన్ రివల్యూషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని "హరిత పరివారం ఆత్మీయ సమ్మేళనం" కార్యక్రమాన్ని కడ్తాల్ మండలం హనుమాస్పల్లి గ్రామంలోని ఎర్త్ సెంటర్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. గత 15 సంవత్సరాలుగా విజయవంతంగా నిర్వహించిన కార్యక్రమాలను గుర్తు చేసుకుంటూ తదుపరి కార్యక్రమాలకు ప్రణాళికను సిద్ధం చేసుకుంటూ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీజీఆర్ కుటుంబ సభ్యులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకుంటూ పరిచయ కార్యక్రమం చేసుకొని సతీ సమేతంగా ఆనందోత్సవాలను జరుపుకున్నారు. ముగ్గుల పోటీలు, బతుకమ్మ సంబరాలు, పిల్లలు పతంగులు ఎగురవేసి గేంతులు వేశారు. అనంతరం భోగి మంటలు వేసి పండుగ వాతావరణంలో తమ ఆనందం వ్యక్తం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య పురుషోత్తం రెడ్డి , కె. లక్ష్మా రెడ్డి, కె. లీల లక్ష్మారెడ్డి, దిలీప్ రెడ్డి, దొంతి నరసింహారెడ్డి,శివప్రసాద్ రావు, తులసి రావు, ఇంద్రసేనారెడ్డి, వెంకట్ రెడ్డి, అన్నమయ్య, రాజేందర్ రెడ్డి, జ్ఞానేశ్వర్, స్టాఫ్ సభ్యులు ఉమామహేశ్వర్ రెడ్డి, అన్నమయ్య, అనుదీప్, కోటి, నగేష్, లక్ష్మీ ప్రసన్న, హరిత మరియు అంధరి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## చైనా వైరస్ పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

### -పెద్ద అంబర్పేట్ మున్సిపల్ కౌన్సిలర్ దేవిడి గీత వేణుగోపాల్ రెడ్డి



ఇబ్రహీంపట్నం, జనవరి 5 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )
చైనా వైరస్ పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని పెద్ద అంబర్పేట్ మున్సిపల్ 16 వ వార్డు కౌన్సిలర్ దేవిడి గీత వేణుగోపాల్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు ఒక ప్రకటనలో మాట్లాడుతూ....చైనాలో ప్రబలిన వైరస్ పట్ల ప్రజలేవ్వరూ కూడా ఆందోళన పడోద్దన్నారు. సాధారణ ఫ్లూ, జలుబు లక్షణాలు కనిపిస్తున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ మాస్కు ధరించే అలవాటును కొనసాగించాలన్నారు. పుష్కలంగా నీరు తాగలన్నారు. పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. షేక్ హ్యాండ్ వద్దన్నారు. బహిరంగ ప్రదేశాల్లో ఉమ్మొద్దన్నారు. ఇంటిని, చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రజలంతా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తినేటప్పుడు చేతులు శుభ్రంగా కడుక్కోవాలన్నారు. గోరు వెచ్చని నీళ్ళు తాగలన్నారు. చలికాలం దృష్ట్యా పలు జాగ్రత్తలు పాటించాలన్నారు. అనారోగ్యానికి గురైన వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. ప్రజలంతా చైనా వైరస్ పట్ల పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ చైనా వైరస్ పట్ల నిర్లక్ష్యం వహించోద్దన్నారు. వైరస్ పట్ల జాగ్రత్తగా ఉండాలని వారు సూచించారు.

# ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణను సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును గౌరవించి అమలు చేయాలి







### మాదిగ మేధావుల ఫోరం రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో తీర్మానం...

హైదరాబాద్, జనవరి 5 (నీలగిరి ఎక్స్ ప్రెస్)
ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణను సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును గౌరవించి అమలు చేయాలని మాదిగ మేధావుల ఫోరం రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రం దొడ్డి కొమురయ్య హాల్ లో సమావేశం జరిగిం ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణను సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును గౌరవించి అమలు చేయాలి. సభా అధ్యక్షత వహించినది వహించిన మాదిగ మేధావుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డా.ఆరేపల్లి రాజేందర్ డిమాండ్ చేశారు. ముఖ్య అతిథులు ప్రొఫెసర్ చింతకింది కాశీం మాట్లాడుతూ 2024 ఆగస్టు 01వ రోజున భారత అత్యున్నత న్యాయస్థానం ఎస్సీ రిజర్వేషన్ జనాభా దామాషా ప్రకారం వర్గీకరణ చేసుకోవచ్చని తీర్పును ఇచ్చిందని, సామాజిక న్యాయం సమకూరాలంటే వర్గీకరణ జరగాల్సిందేనని భారత రాజ్యాంగం ప్రకారం అట్టడుగు వర్గాలకు అందరికీ న్యాయం జరగాలని న్యాయమూర్తులు అభిప్రాయపడి తీర్పు ఇచ్చినారని వక్తలు అభిప్రాయపడ్డారు. కనుక సుప్రీంకోర్టు తీర్పును గౌరవించి ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు అనుకూలంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా మద్దతు ప్రకటించారని గుర్తు చేశారు. దానికి అమలు కావలసిన చర్యలను వెంటనే ప్రారంభిస్తానని తెలియజేశారు. దానికోసం క్యాబినెట్ సబ్ కమిటీని వేశారుని, ఆ తరువాత హైకోర్టు రిటైర్డ్ జడ్జి తో ఎక సభ్యు కమిషన్ కూడా వేశారు వెంటనే నివేదికను తీసుకొని వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని మేం డిమాండ్ చేశారు. ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణతో ఒక మాల, మాదిగలే కాకుండా మిగతా అన్ని ఉపకులాలకు నేతకాని, రెల్లి , మోచి బైండ్ల, సిందూ, డక్కలి లాంటి 59 కులాల అట్టడుగు వర్గాలకు లబ్ధి పొందుతుందని, అసలు ఇంత వరకు విద్యా ,రాజకీయాల లో ఇప్పటివరకు ప్రాధాన్యత లేని అట్టడుగు వర్గాలకు అవకాశాలు అన్నారు. మాల సోదరులు పెద్దన్న పాత్ర పోషించి దీనికి అడ్డుపడకుండా పునరాలోచన చేసుకుని అందరికీ న్యాయం జరిగే విధంగా ఎస్సీ కులాలలో ఉన్న 59 కులాలకు వారి జనాభా దామాషా ప్రకారం ఎవరి వారికి దక్కే విధంగా సామాజిక న్యాయానికి పునాదులు వేసి ఎస్సీల అభివృద్ధికి దోహదం చేయాలని కోరడం జరిగింది. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను సమర్థిద్దాం, షెడ్యూల్ కులాల రిజర్వేషన్ల పెంపు కొరకు, షెడ్యూల్ కులాల హక్కుల కొరకు ఐక్యమత్యంతో పోరాటం చేద్దామన్నారు. రాష్ట్రస్థాయి కార్యవర్గ సమావేశ కీలక తీర్మానాలు చేయడం జరిగింది. ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ ను వెంటనే అమలు చేయాలి జిల్లా కమిటీ, రాష్ట్ర కమిటీ నియమించడం. గ్రామ, మండల, జిల్లా రాష్ట్రస్థాయి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేయించాలి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తొలి దళిత మహిళా స్పీకర్ తెలంగాణ ఉద్యమ నాయకురాలు శ్రీమతి సదాలక్ష్మి అమ్మగారి విగ్రహం ఏర్పాటు అలాగే మాదిగ భవన్ కు హైదరాబాద్ లో ఐదెకరాల స్థలంలో నిర్మించాలి. కీలక మాదిగల కులవృత్తి లిడ్ క్యాప్ ను పునరుద్ధరించి కార్పొరేషన్ ఏర్పాటు చేసి చైర్మన్, డైరెక్టర్లను నియమించి 12 వేల కోట్ల బడ్జెట్ ను కేటాయించి లెదర్ ఇండస్ట్రీ రాష్ట్రంలో ప్రకటించిన రెండు మెగా పార్కులను వెంటనే ప్రారంభించి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల మాదిగ కాలనీలలో హెల్త్ క్యాంప్స్ మెడికల్ క్యాంపు లను మరియు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం అదేవిధంగా మరి బ్యాంకు నుండి లోన్స్ గాని వాళ్ళ అభివృద్ధి కోసం ప్రభుత్వ పథకాలు కోసం పర్యవేక్షించడం ప్రభుత్వ నుంచి వచ్చే సంక్షేమ పథకాలు ఎస్సీ ఎస్టీలకు అందుతున్నాయా లేదా ముఖ్యంగా మాదిగల అందుతున్నాయా లేదా అనేది మాదిగ ఉప కులాల కు అందుతున్నాయా లేదా అని పర్యవేక్షించడం అదే కాకుండా ఉన్నత విద్య కోసం చదివే పిల్లల అంబేద్కర్ అభయ హస్తం పథకానికి ఆర్థికంగా లేని వారికి ప్రభుత్వం నుంచి బ్యాంకు నుంచి సపోర్ట్ చేయడం సహకారాలు అందించడం. మాదిగ మేధావుల ఫోరం ప్రధాన ఉద్దేశం మాదిగలలో అవగాహన మరియు ఐక్యత కల్పించడం మరియు వాళ్ళ యొక్క అభివృద్ధి అంటే బిజినెస్ పరంగా కూడా తీర్చిదిద్దడం కోసం మాదిగ మేధావుల ఫోరం సహకరిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను అమలు చేయడంలో జాప్యం చేస్తే మాదిగ మేధావులు ఆధ్వర్యంలో లక్ష మందితో త్వరలో బహిరంగ సభ ఏర్పాటు చేసి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడం జరుగుతుంది. ఈ యొక్క కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ప్రొఫెసర్ ఖాసిం గారు, ముఖ్య సలహాదారులు పల్లెల వీరస్వామి రైల్వే మేనేజర్ రిటైర్డ్, డా.చీమ శ్రీనివాస్ పీడియాట్రిషన్ ఈఎస్ఐ హాస్పిటల్, సామర్ల కిరణ్, ఎంటర్ప్యూనర్, టి.ఈశ్వర్ డిప్యూటీ కలెక్టర్ రిటైర్డ్ ఉపాధ్యక్షులు ఏ.సాయిబాబా జనరల్ మేనేజర్ ఎస్బిఐ రిటైర్డ్, జె.నర్సింగరావు రిటైర్డ్ జీఎం, ఎం.నరసయ్య డిప్యూటీ డైరెక్టర్ రిటైర్డ్, ప్రసన్న సోషల్ యాక్టివిటీస్, మొలుగు రాజు మీడియా అండ్ అధికార ప్రతినిధి ట్రెజరర్ బెజ్జంకి రాంబాబు, సెంట్రల్ బ్యాంక్ మేనేజర్ రిటైర్డ్ కార్యదర్శులు గడ్డ యాదయ్య, ఎం.నర్సింగరావు, బిరై ఆనందు, దర్శనం జాన్, పిల్లోడి లక్ష్మయ్య ఎన్ జి ఓ. గడ్డం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# రామ్ చరణ్... మా బంగారం

### - పవన్ కల్యాణ్




రాజమండ్రి, జనవరి 5 (నీలగిరి ఎక్స్ ప్రెస్)
రాజమండ్రిలో నిర్వహించిన గేమ్ చేంజర్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో ఏపీ డిప్యూటీ సీఎం మరియు టాలీవుడ్ పవర్ స్టార్ పవన్ కల్యాణ్, హీరో రామ్ చరణ్ పై ప్రశంసల వర్షం కురిపించారు. రామ్ చరణ్ తనకెంతో ఇష్టమైన వ్యక్తి అని, ఎంత ఎదిగినా ఒదిగి ఉండే వ్యక్తి అని పేర్కొన్నారు. రామ్ చరణ్ అందరు హీరోల పట్ల ఎంతో గౌరవం చూపిస్తాడు. మా నాన్న ఏం తలుచుకుని పేరు పెట్టాడో కానీ, ఆ పేరును సార్థకం చేసుకుంటున్నాడు. కొన్ని రోజులు అయ్యప్పమాల వేసుకుంటాడు, మరికొన్ని రోజులు ఆంజనేయస్వామి మాల వేసుకుంటాడు. ఎందుకురా ఇలా మాలలు వేస్తుంటావు అని అడిగినప్పుడు, నా బాధ్యతల నుంచి తప్పుకోకుండా ఉండడానికి, నన్ను నేను నియంత్రించుకోవడానికి, అహంకారం రాకుండా ఉండడానికి మాల వేసుకుంటానని చెబుతుంటాడు. సంవత్సరంలో కనీసం వంద రోజులు మాల ధరించి ఉంటాడు. కాళ్లకు చెప్పులు కూడా వేసుకోడు. నేనే చెప్పులు లేకుండా తిరగాలంటే ఇబ్బందిపడతాను. కానీ రామ్ చరణ్ మామూలు హీరో కాదు, తను ఆస్కార్ వరకు వెళ్లాడు, అమెరికాలో కూడా చెప్పుల్లేకుండానే ఉంటాడు. అందుకెంతో ధైర్యం ఉండాలి. అవసరమైతే సూటు బూటు వేసుకోగలడు, లేకపోతే అయ్యప్ప మాలలోనైనా కనిపిస్తాడు. వ్యక్తిత్వంలో ఎంతో బలం ఉంటేనే ఇలాంటివి సాధ్యం. అలాంటి రామ్ చరణ్ పదహారణాల తెలుగువాడు, మా బంగారం! మేం ఒక తల్లికి పుట్టకపోయినా నా తమ్ముడు. ఎంతో వినయవిధేయతలు ఉన్న వ్యక్తి. అతడికి అద్భుత విజయాలు కలగాలని ఒక బాబాయిగా, ఒక అన్నగా ఆశీర్వదిస్తున్నా. ఐ లవ్యూ రామ్ చరణ్, ఐ లవ్యూ ఆల్" అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# ఇది రైతు పక్షపాత ప్రభుత్వం

### రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు కేవీఎన్ రెడ్డి



**వంగూర్, జనవరి 5 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు కేవీఎన్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రైతులకు ముఖ్యమంత్రి శుభవార్త చెప్పారని, రైతుల పక్షాన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. రైతు భరోసా పథకం కింద ఎకరానికి 6000 రూపాయలు, సంవత్సరానికి 12,000 రూపాయలు అందించనున్నట్లు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయం తెలంగాణ రైతులకు ఆర్థికంగా మేలు చేస్తుందని, ముఖ్యమంత్రికి అభినందనలు తెలిపారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, ప్రభుత్వం ముందుకు నెట్టుకొస్తుందని, సంక్షేమ కార్యక్రమాలు చేస్తూ ప్రతిపక్షాల ఆరోపణలను తిప్పికొడుతున్నట్లు పేర్కొన్నారు. భూమిలేని రైతు కూలీలకు కూడా సంవత్సరానికి 12,000 రూపాయలు అందించడం మానవ కోణంలో సహా సహృదయపేతమైన నిర్ణయమని అన్నారు. జనవరి 26 నుండి రేషన్ కార్డు ఇవ్వడం ప్రారంభించనున్నట్లు, గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డు లేక ఇబ్బందులు పడుతున్న పేద వర్గాలకు ఇది మేలు చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చే సన్న బియ్యం కార్యక్రమం దేశంలో ఏ రాష్ట్రంలో లేనిదని, రైతులు మరియు రైతు కూలీలు మంచి భోజనం చేయాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి ఈ నిర్ణయం తీసుకున్నారని వివరించారు. రాష్ట్రంలో రేషన్ కార్డులు పెండింగ్‌లో ఉన్నాయని, ప్రతి నియోజకవర్గానికి దాదాపు 350 ఇండ్లు ఇవ్వాలని ఉద్దేశంతో ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు కేవీఎన్ రెడ్డి, ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయాలను స్వాగతిస్తున్నామని తెలిపారు.

# చెట్టు = అమ్మ, చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**
-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**
-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.
చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"
మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

## కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులుగా
# బర్రె రాజ్ కుమార్ నియామకం

**-నియామక పత్రాన్ని అందజేసిన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహ రెడ్డి**
**-కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తా**
**-కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బర్రె రాజ్ కుమార్**



ఇబ్రహీంపట్నం, జనవరి 5 (నీలగిరి ఎక్స్ ప్రెస్ : కాంగ్రెస్ బలోపేతం కోసం కృషి చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలకు అన్ని విధాల న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహ రెడ్డి అన్నారు. ఈ మేరకు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పెద్ద అంబర్పేట్ మున్సిపల్ కుంట్లూర్ గ్రామానికి చెందిన బర్రె రాజ్ కుమార్ ని నియమించారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహ రెడ్డి చేతుల మీదుగా బర్రె రాజ్ కుమార్ నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా చల్లా నర్సింహ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం మరింతా కృషి చేయాలని కోరారు. ఇందిరమ్మ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలని సూచించారు. ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేస్తే తగిన గుర్తింపు ఉంటుందని తెలిపారు. పేదల సంక్షేమం,అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి ముందు చూపుతో అడుగులు వేస్తున్నారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలన కొనసాగుతుందని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తాను చాటాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం నూతనంగా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులుగా నియమితులైన బర్రె రాజ్ కుమార్ మాట్లాడుతూ...గతంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎస్సీ సెల్ చైర్మన్ గా, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ గా పార్టీకి, ప్రజలకు ఎన్నో రకాల సేవలను అందించానని పేర్కొన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చేందుకు సాయ,శక్తులా ఎంతగానో కృషి చేశానని తెలిపారు. పార్టీ నియమ,నిబంధనలు తూచ తప్పకుండా పాటిస్తానని, కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. పార్టీని క్షేత్రస్థాయిలో పటిష్టం చేసేందుకు చర్యలు తీసుకుంటాన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి గడపకు తీసుకెళ్తానని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తానని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేస్థానని పేర్కొన్నారు. నాపై నమ్మకం ఉంచి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించినందుకు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహ రెడ్డి, పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# హైదరాబాద్‌కు ఎలక్ట్రిక్ బస్సులు, ఈ మార్గంలోనే

హైదరాబాద్, జనవరి 5(నీలగిరి ఎక్స్ ప్రెస్)
తెలంగాణ ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికుల రద్దీ విపరీతంగా పెరిగింది. మహాలక్ష్మీ పథకంలో భాగంగా మహిళలు, బాలికలు, ట్రాన్స్‌జెండర్లకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తుండటంతో బస్సుల్లో రద్దీ పెరిగింది. కొన్ని బస్సుల్లో కాలు పెట్టేందుకు కూడా జాగా ఉండట్లేదు. పథకం అమలుకు ముందు రాష్ట్రవ్యాప్తంగా రోజువారీ బస్సు ప్రయాణికుల సంఖ్య దాదాపు 25 లక్షలు ఉండగా.. ప్రస్తుతం ఆ సంఖ్య 60 లక్షలకు చేరుకుంది. దీంతో రద్దీకి అనుగుణంగా కొత్త బస్సులు కొనుగోలు చేసేందుకు ఆర్టీసీ యాజమాన్యం సిద్ధమైంది. పర్యావరణ హితమైన ఎలక్ట్రిక్ బస్సులు కొనుగోలుకు మ్మొగ్గు చూపుతున్నారు. తాజాగా.. బస్సు ప్రయాణికులకు ఆర్టీసీ యాజమాన్యం తీపి కబురు చెప్పింది. హనుమకొండ-హైదరాబాద్ మార్గంలో ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తీసుకొచ్చారు. కాలుష్య రహితంతోపాటు ఇంధన భారం తగ్గించుకునేందుకు ప్రవేశపెట్టిన ఎలక్ట్రిక్ బస్సులు రోడ్డెక్కాయి. ఈ ఎలక్ట్రిక్ బస్సులను సంస్థ అద్దె ప్రాతిపదికన నడపుతోంది. అందు కోసం జేబీఎం సంస్థతో ఇప్పటికే ఒప్పందం కుదుర్చుకుంది. డ్రైవర్లు, నిర్వహణ బాధ్యత కూడా ఆ సంస్థే చూసుకోంది. ఆర్టీసీ తరపున కండక్టర్లు మాత్రమే ఉండనున్నారు. ఈ



కొత్త ఎలక్ట్రిక్ బసులు వరంగల్-2 డిపో కేంద్రంగా నడపనున్నారు. డిపో ఆవరణలోనే బస్సులకు అవసరమైన ఛార్జింగ్ పాయింట్లు సైతం ఏర్పాటు చేశారు. ఇక మార్చిలోపు తెలంగాణ వ్యాప్తంగా 799 కొత్త ఎలక్ట్రిక్ బస్సుల్ని రోడ్డెక్కించనున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఇటీవల వెల్లడించారు. వాటిలో హైదరాబాద్ నగరానికి 353 బస్సులు కేటాయిస్తామన్నారు. మిగిలిన 446 బస్సులను కరీంనగర్, సూర్యాపేట, నిజామాబాద్, వరంగల్, నల్గొండ జిల్లాలకు కేటాయించనున్నట్లు స్పష్టం చేశారు. మహాలక్ష్మి ఫ్రీ బస్సు పథకంతో ఆర్టీసీ లాభాల్లోకి వచ్చిందని మంత్రి వెల్లడించారు. బస్సుల్లో రోజువారీ ప్రయాణికుల సంఖ్య 58 లక్షలకు పెరిగిందని అన్నారు. ముఖ్యంగా డిసెంబరు 30 నాటికి 125.50 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసిన మహిళలకు రూ.4,225 కోట్ల డబ్బు ఆదా అయ్యిందని తెలిపారు. కాగా, కొత్తగా ఈ ఎలక్ట్రిక్ బస్సులు కూడా అందుబాటులోకి వస్తే బస్సుల్లో రద్దీ తగ్గనుంది. ప్రయాణికులు హ్యాపీగా కూర్చొని ప్రయాణాలు చేసే అవకాశం రానుంది.

# దేవాలయ అభివృద్ధి పనులకు దాత ఎలుకుర్తి నారాయణ ఆర్థిక సహకారం



షాద్ నగర్, జనవరి 5 (నీలగిరి ఎక్స్ ప్రెస్)
షాద్ నగర్ పట్టణంలోని ఆజిపల్లి రోడ్డులోని విజయనగర్ కాలనీలోని శ్రీ వీరాంజనేయ సహస్ర లింగేశ్వర స్వామి దేవాలయంలో అభివృద్ధి పనులకు దాత ఎలుకుర్తి నారాయణ ఆర్థిక సహకారం అందించారు. దేవాలయ ప్రాంగణంలో బండలు వేయడానికి మరియు ఇతర అవసరాల నిమిత్తం దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులకు రూ. ఒక లక్ష రూపాయలు అందించారు. ఈ సందర్భంగా, దేవాలయ అభివృద్ధి మరియు భక్తుల అవసరాలను తీర్చడంలో భాగస్వాములు కావడం ఎంతో ఆనందంగా ఉందని ఎలుకుర్తి నారాయణ అన్నారు.
అనంతరం, దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు దాత ఎలుకుర్తి నారాయణ మరియు ఆయన కుమారుడు శ్రీనివాసులను శాలువాలతో సన్మానించారు.
ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ సభ్యులు జి. బాలగోపాల్, శంకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, ఈ. వెంకట్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, బాలయ్య, సురేందర్ గౌడ్, భగవంత్ గౌడ్, లింగం, ఆర్యవైశ్య సంఘం నాయకులు ఎం. సాని శ్రీనివాస్, నర్సింలు, నీల రవి, ఎన్‌వి రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌కు ఘన సన్మానం



కడ్తాల్, జనవరి 5 (నీలగిరి ఎక్స్ ప్రెస్)
కడ్తాల్ మండల పరిధిలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగర గిరి ప్రీతంను కలసి శాలువాతో ఘనంగా సన్మానించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఇటీవల నూతనంగా ఏర్పడ్డ రంగారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులుగా ఎన్నికైన పంది పెంటయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్టీ ఆఫీస్ ఓపెనింగ్ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగర గిరి ప్రీతం, కడ్తల్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పోతుగంటి అశోక్, మాజీ సర్పంచ్ పోతుగంటి శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రీతం మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలనలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దళితుల కోసం అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చిందని, దళితులకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. అదేవిధంగా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా నిరుపేదలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈర్లపల్లి జగన్, శీను, రమేష్ మరియు ఇతరులు పాల్గొన్నారు.

# భూమిలేని నిరుపేదలకు రూ 12వేల ఆర్థిక చేయుత

**-ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం చారిత్రాత్మకం వ్యవసాయ యోగ్యమైన భూములు అన్నింటికి రైతు భరోసా పన్నెండు వేలు**
**-ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి**



వనపర్తి, జనవరి 5(నీలగిరి ఎక్స్ ప్రెస్) :
అన్నదాతల అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలు రైతులకు అన్ని విధాలుగా లబ్ధిచేకురుస్తున్నాయని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం భూమిలేని నిరుపేదలకు 12000 ఆర్థిక సహాయం, వ్యవసాయోగమైన భూములన్నిటికీ రైతు భరోసా కింద 12 వేల రూపాయలు ప్రతి ఎకరాకు అందించడంపట్ల నిర్ణయం తీసుకోవడంతో ఆయన సంతోషం వ్యక్తం చేస్తూ ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం రైతు భరోసాను రూ 12 వేలకుపెంచిందన్నారు. గత ప్రభుత్వం కేవలం రూ.10 వేలు రైతు బంధు ఇచ్చిందని అంతకంటే ఎక్కువగా రైతు భరోసా పథకం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఏడాది ఎకరానికి రూ.12 వేల చొప్పున రైతులందరికీ పెట్టుబడి సాయం చెల్లించాలని నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు.
ఎలాంటి షరతుల్లేకుండా వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ ప్రతీ ఎకరానికి రైతు భరోసా చెల్లింపు జరుగుతుందన్నారు గత ప్రభుత్వం చెల్లించినట్లుగా రాళ్లు రప్పలు, రోడ్లు రహదారులకు, రియల్? ఎస్టేట్? వెంచర్లకు రైతు భరోసా నిలిపివేయడంతో నిజమైన రైతన్నలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ నెల 20వ తేదీలోగా ఈ అనర్హులను గుర్తించి తొలగించే ప్రక్రియను ప్రత్యేక అధికారుల బృందం చేపడుతుందని ఆయన అన్నారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన జనవరి 26వ తేదీ నాటికి 75 సంవత్సరాలు పూర్తి అవుతాయని ఈ రిపబ్లిక్ డే ఉత్సవాలను పురస్కరించుకుని అదే రోజు నుంచి రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేయనున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం వినూత్న కార్యక్రమం చేపట్టిందని, దేశంలో ఎక్కడా లేని విధంగా నిరుపేద వ్యవసాయ కూలీ కుటుంబాలను ఆర్థికంగా ఆదుకునేందుకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా ఏడాదికి రూ.12 వేలు నగదు ఆర్థిక సహాయం అందజేయున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# వ్యాపార సవాళ్లను అధిగమించేందుకు స్కిల్స్‌ఫియర్' శిక్షణా శిబిరం



హైదరాబాద్, జనవరి 5 (నీలగిరి ఎక్స్ ప్రెస్)
వ్యాపార రంగంలో నూతన అవకాశాలను అన్వేషిస్తూ, నెట్‌వర్కింగ్‌తో విజయాన్ని సాధించేందుకు వీ వైశ్య సంస్థ వ్యవస్థాపకులు అనిల్ గుప్త సూచనలతో ప్రత్యేకంగా కౌండిన్య, వసిష్ట హౌజ్ లను ఉద్దేశించి నిర్వహించిన 'స్కిల్స్‌ఫియర్' శిక్షణా శిబిరం ఆదివారం సోమాజిగూడలోని హెూటల్ ది పార్క్‌లో అట్టహాసంగా జరిగింది. గ్లోబల్ ప్రెసిడెంట్ సువర్ణ కుమార్ ముఖ్య అతిథిగా హాజరుకాగా, రాష్ట్ర, జాతీయ స్థాయి సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ శిక్షణా శిబిరం వ్యాపార అభివృద్ధికి సంబంధించి అంతర్గత నైపుణ్యాలను పెంచడమే కాకుండా, నెట్‌వర్కింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించింది. శిక్షణ కార్యక్రమాన్ని ప్రసిద్ధ వ్యాపార శిక్షకులు సంతోష్ మరియు అజయ్ సమర్థవంతంగా నిర్వహించారు. వారు వ్యాపారంలో ఎదురయ్యే సమస్యలను క్రియేటివ్‌గా అధిగమించేందుకు విలువైన సూచనలు అందించడమేకాకుండా, టెక్నాలజీ వినియోగం, మార్కెటింగ్ వ్యూహాలు, డిజిటల్ వృద్ధిపై వివరించారు. సంబంధాల నిర్మాణం ద్వారా వ్యాపార శక్తిని ఎలా విస్తరించాలో ప్రాక్టికల్ గైడెన్స్ ఇచ్చారు. ఈ శిబిరంలో కౌండిన్య, వసిష్ట పీఎస్టీ లు పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా పలువురు సభ్యులు తమ అభిప్రాయాలను పంచుకుని, ఈ శిక్షణతో కొత్త ఉత్సాహం లభించిందని, ఇక్కడ పొందిన జ్ఞానం తమ వ్యాపార విజయానికి ప్రధాన బలం అవుతుందని అభిప్రాయపడ్డారు. గ్లోబల్ ప్రెసిడెంట్ సువర్ణ కుమార్ మాట్లాడుతూ, ఈ శిక్షణా కార్యక్రమం సభ్యుల నైపుణ్యాలను ఒక మెట్టుపైకి తీసుకువెళ్తుందని, వ్యక్తిగత, వృత్తి లక్ష్యాలను చేరుకునేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని, ఇది ప్రతి సభ్యుడికీ మార్గదర్శకంగా నిలుస్తుందని ఉద్ఘాటించారు. కార్యక్రమం చివర్లో పాల్గొన్న సభ్యులకు ధ్రువపత్రాలు అందజేసి, నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా, ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు ప్రతి మూడు నెలలకోసారి నిర్వహించి, సభ్యుల అభివృద్ధికి దోహదపడతామని వెల్లడించారు. వివిధ వ్యాపార వర్గాలకు చెందిన సభ్యులు ఆహ్లాదకర వాతావరణంలో నెట్‌వర్కింగ్‌ను మరింత బలోపేతం చేసుకుంటూ శిబిరాన్ని విజయవంతం చేశారు. స్కిల్స్‌ఫియర్ కార్యక్రమం ప్రతి ఒక్కరిలో విశ్వాసం, విజ్ఞానం, ఆత్మవిశ్వాసాన్ని నింపిన గొప్ప వేదికగా నిలిచింది.

## స్థానిక సంస్థల గెలుపు లక్ష్యంగా పని చేయాలి !

– తాండ్ర రవీందర్



యాచారం జనవరి 5 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )
నక్కర్త – మేడిపల్లి గ్రామం లో బూత్ అధ్యక్షుల ఎన్నిక కొరకు జరిగిన కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజెపి మండల అధ్యక్షులు తాండ్ర రవీందర్ మేడిపల్లి గ్రామం లో ఉన్న నాలుగు బూత్ లకు ఎన్నికైన వారికి మాజి ఎంపీటీసీ ముంత జంగయ్య బిజెపి సీనియర్ నాయకులు బూర యాదయ్య, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు వంగూరీ జంగయ్య యాదవ్ తో కలిసి నియామకపత్రాలు అందచేశారు వారిలో 23వ బూత్ అధ్యక్షులుగా బన్నే సురేష్, 24వ అధ్యక్షులుగా వంగూరీ శ్రీశైలం, 25వ బూత్ అధ్యక్షులు గా కొంపోజు శ్రీనివాస్ చారి, 26వ బూత్ అధ్యక్షులుగా దాంతోజు వినోద్ చారి ఉన్నారు, వీరిని ఉద్దేశించి మాట్లాడిన తాండ్ర రవీందర్ రాబోయే స్థానిక ఎన్నికలలో సమిష్టిగా పని చేసి పార్టీ నిర్ణయించిన అభ్యర్థి ని గెలిపించాలని కోరారు ఇట్టి కార్యక్రమం లోబీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు గోరిగే బీరప్ప,సిందం కృష్ణ, జమ్మ మహేందర్, లిక్కి వెంకట్ రెడ్డి, బండ లింగం, బన్నే శివ, బన్నే గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# పంట పండించే ప్రతి రైతుకు రైతు భరోసా

-సాగు భూములకే సాయం పట్ల సంతోషం
-జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి




వనపర్తి, జనవరి 5(నీలగిరి ఎక్స్ ప్రెస్) :
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతంగానికి కొత్త సంవత్సరంలో మంచి జరగాలని వ్యవసాయాన్ని పండుగ చేయాలని ఉద్దేశంతో నిన్న సాయంత్రం జరిగిన క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో రైతు భరోసా పై కీలక నిర్ణయం తీసుకోవడం పట్ల ప్రభుత్వానికి కృతజ్ఞతలుతెలియజేసుకుంటున్నామని లికిసాన్ కాంగ్రెస్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి, మత్స్యశాఖ జిల్లా అధ్యక్షుడు యాదయ్య ముదిరాజ్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎండి సమద్దఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల 26 నుండి అంటే రాజ్యాంగం జరిగి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజలకు మూడు పథకాలను అమలులోకి తేవడం పట్ల చాలా సంతోషకరమని సాగుచేసిన భూములకే రైతు భరోసా కింద ఎకరాకు 12 వేలు చెల్లింపు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద భూమిలేని వ్యవసాయ కుటుంబ రైతులందరికీ ఏడాదికి రూ 12 వేలు అందించడం అదేవిధంగా 10 ఏళ్లు ఎదురు చూస్తున్న నిరుపేద ప్రజలు అర్హులైన వారందరికీ కొత్త రేషన్ కార్డులు జారీ చేయడం నిర్ణయం తీసుకోవడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలుపుతున్నాము. గత పదేళ్లు బీఆర్ఎస్ ప్రభుత్వం వ్యవసాయం చేయాని రాళ్లు, రప్పలు, గుట్టలు, రోడ్లకు, పరిశ్రమల భూములకు, రియల్ ఎస్టేట్ వెంచర్లకు, వందల ఎకరాలను కబ్జా చేసిన నాయకుల భూములకు ఇచ్చి రైతు బంధు పేరుతో రూ 22 వేల కోట్లు ప్రజాధనాన్ని బీఆర్ఎస్ నాయకులు దుర్వినియోగం చేసి నిజమైన రైతులకు ఇవ్వకుండా అసాములైన పెద్ద పెద్ద రైతులకు ఇచ్చి రాష్ట్రాన్ని అప్పుల కుప్పలుగా తయారు చేసిందిని వారు అన్నారు ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వన్న ఎలాంటి షరతులు లేకుండా సాగు చేసి పంట పండించే ప్రతి రైతుకు అందే విధంగా పంట పెట్టుబడి కోసం ఆర్థిక సాయం ప్రకటించి రైతు భరోసా ఇవ్వడం పట్ల చాలా సంతోషకరమైన విషయమని అలాగే పాలమూరు ముద్దుబిడ్డ అయినా దివంగత నేత ఎస్ జైపాల్ రెడ్డి పేరుతో పాలమూరు ప్రాజెక్టుకు పేరు పెట్టడం చాలా సంతోషమని తెలియజేసుకుంటూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రభుత్వం పైన ప్రజల ఆశీస్సులు, దేవుని దివ్యనలు ఉండేలా ప్రార్థించాలని ప్రజలను కోరుతున్నాను.

## బద్రీనాథ్ గుప్త ను ఘనంగా సన్మానించి బిఆర్ఎస్ నాయకులు



ఇబ్రహింపట్నం జనవరి 5( నీలగిరి ఎక్స్ ప్రెస్ ) :
ఆర్య వైశ్య మహాసభ రంగారెడ్డి జిల్లా కోశాదికారి గా నూతన గా బాధ్యతలు చెపట్టిన వనపర్తి బద్రినాథ్ గుప్తను సన్మాణించినా మంచాల బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు చీరాల రమేష్ ,ప్రధాన కార్యదర్శి కాట్రోత్ బహదూర్, ఇబ్రహీపట్నం బిఆర్ఎస్ నాయకులు నిట్టు జగదీశ్, ప్రశాంత్ యాదవ్, యాదగిరి గౌడ్ , వినోద్ , కిరణ్, శ్రీకాంత్ తదితరులు.

## తారక రామారావుకు శుభాకాంక్షలు తెలిపిన మాజీలు




వనపర్తి, జనవరి 5(నీలగిరి ఎక్స్ ప్రెస్):
ఆదివారం తెలంగాణ భవన్ లో బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే టీ ఆర్ ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ జేసిన మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజరెడ్డి,మాజీ ఎం పి రావుల చెంద్రశేఖర్ రెడ్డి,మాజీ మ్మెల్యే ఆలా వేంకటేశ్వర రెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల తారక రమా రావు మాట్లాడుతూ 2025 సంవత్సరములో తెలంగాణ ప్రజలందరికీ, మంచి జరగాలని తనకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి మాజీ ఎంపీ మాజీ ఎమ్మెల్యేలకు తిరిగి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఉమ్మడి జిల్లా పాలమూరు లో పార్టీపరంగా చేయవలసిన కార్యక్రమాలపై చర్చ జరిగినట్లు ఆదివారం ఒక ప్రకటనలో పార్టీ వర్గాలు తెలిపాయి.

## డ్రైనేజీ మరియు పార్క్ ప్రహరీ గోడలకు శంకుస్థాపన చేసిన బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్



బోడుప్పల్, జనవరి 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
: బోడుప్పల్ పరిధిలోని 23వ డివిజన్‌లో డ్రైనేజీ మరియు పార్క్ ప్రహరీ గోడ శంకుస్థాపన కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం కోసం 78 లక్షల నిధులు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా మేయర్ తోటకూర అజయ్ యాదవ్ మాట్లాడుతూ, నగర అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తామని, పారిశుధ్య సమస్యలను పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, స్థానిక కార్పొరేటర్ రాసల వెంకటేష్ యాదవ్, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి, దానగాళ్ల యాదగిరి, బోడుప్పల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి విశ్వం గుప్త తదితరులు పాల్గొన్నారు.

## డీకే అరుణ సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్, జనవరి 5 (నీలగిరి ఎక్స్ ప్రెస్):
జూబ్లీహిల్స్‌లో జరిగిన ప్రెస్ మీట్‌లో ఎంపీ డీకే అరుణ, సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు. రైతు భరోసా పథకం కింద 15,000 రూపాయలు ఇస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి, ఇప్పుడు 12,000 రూపాయలు మాత్రమే ఇస్తామని ప్రకటించడం రైతులను మోసం చేయడమేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఏ ఒక్క గ్యారెంటీ అమలు చేయకుండా మోసం చేసిందని, రేవంత్ రెడ్డి రైతులకు క్షమాపణ చెప్పాలని డీకే అరుణ డిమాండ్ చేశారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జైపాల్ రెడ్డి పేరు పెట్టడాన్ని ఖండిస్తూ, జైపాల్ రెడ్డి పాత్ర ఏమిటో రేవంత్ రెడ్డి చెప్పాలని డీకే అరుణ ప్రశ్నించారు. కేంద్ర మంత్రి గా ఉన్న జైపాల్ రెడ్డి పాలమూరు కు జాతీయ హెూదా ఎందుకు తేలేదని, పోలవరం ప్రాజెక్టు కు జాతీయ హెూదా ఎందుకు వచ్చిందో సమాధానం చెప్పాలని డీకే అరుణ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విద్యార్థినిలకు భద్రత లేకుండా పోయిందని, కాలేజీ లు, హాస్టల్ లలో సీక్రెట్ కెమెరాలు ఎలా వస్తున్నాయో ప్రభుత్వం ఆలోచించాలన్నారు. సోషల్ మీడియాలో బూతులు తిట్టించడం, విమర్శలను స్వీకరించకుండా వ్యతిరేక పోస్టులు పెట్టినవారిని అరెస్ట్ చేయడం తగదని డీకే అరుణ అన్నారు.

## కసిరెడ్డి నారాయణరెడ్డి సన్మానించిన చల్లా సురేందర్ రెడ్డి



కల్వకుర్తి, జనవరి 5 (నీలగిరి ఎక్స్ప్రెస్)
కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని ఆయన నివాసంలో చల్లా సురేందర్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.
ఈ సందర్భంగా చల్లంపల్లి వంపుగూడ గ్రామపంచాయతీలో ఉన్న వివిధ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినట్లు కాంగ్రెస్ పార్టీ చల్లంపల్లి సీనియర్ నాయకులు చల్లా సురేందర్ రెడ్డి తెలిపారు.

# పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు సూదిని జైపాల్ రెడ్డి పేరు పట్ల హర్షం



కల్వకుర్తి,జనవరి 5 (నీలగిరి ఎక్స్ ప్రెస్)

కల్వకుర్తి ఉత్తమ పార్లమెంటరియన్ స్వర్గీయ జైపాల్ రెడ్డి పేర్లు నాలుగు జిల్లాలను పూర్తిస్థాయిలో శశ్యామలం చేసి వ్యవసాయ రంగంలో మరియు తాగునీటి సమస్యలను తీర్చే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ద్వారా ప్రాజెక్టు మన ప్రాంతానికి చెందిన తెలంగాణ సాధకుడు ప్రజాస్వామ్యవాదిగా పిలువబడే కాంగ్రెస్ నాయకుడు జైపాల్ రెడ్డి ని వచ్చే తరం కాంగ్రెస్ కార్యకర్తలు గుర్తించే విధంగా జైపాల్ రెడ్డి పేరు పెట్టడం మంచి శుభ పరిణామమని అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వ క్యాబినెట్ ఏకగ్రీవంగా తీర్మానం చేయడం సంతోషించదగ్గ విషయం అని ఇందుకుగాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మరియు మంత్రులు కు.ప్రత్యేక ధన్యవాదాలు తెలుపడం జరిగింది కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ.బ్లాక్ అధ్యక్షుడు కాయతి విజయ్ కుమార్ రెడ్డి వివరించడం జరిగింది

# వీహెచ్ ఇంటిలో ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్ ....



అంబర్పేట్, జనవరి 5 (నీలగిరి ఎక్స్ ప్రెస్):

వి.హనుమంతరావు నివాసంలో ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్ మాజీ పీసీసీ అధ్యక్షుడు వి.హనుమంతరావు ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి శంభుల శ్రీకాంత్ గౌడ్, జగదీశ్వర్ రావు, అప్సర్, యూసుఫ్, జహీ, రాజేష్, అగర్వాల్ ఉదయ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సివిల్స్ ఇంటర్వ్యూకి ఎంపికైన ఆంజనేయులకు ముఖ్యమంత్రి ఆర్థిక సాయం




వంగూరు, జనవరి 5 (నీలగిరి ఎక్స్ ప్రెస్)

వంగూరు మండలం తిప్పరెడ్డిపల్లి గ్రామానికి చెందిన గోకమల్ల ఆంజనేయులు ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా లక్ష రూపాయల ఆర్థిక సాయం అందుకున్నారు. ఆంజనేయులు సివిల్స్ ఇంటర్వ్యూకి ఎంపికైన సందర్భంగా ముఖ్యమంత్రి చెక్కును అందజేశారు.

ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సిపిఐ ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# నూతన పట్టు వస్త్రాల అలంకరణకు హాజరైన మాజీమంత్రి జగదీశ్వర్ రెడ్డి

ఆలేరు ఆర్సీ, 05జనవరి(నీలగిరి ఎక్స్ ప్రెస్)

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు పట్టణంలోని లక్ష్మీ నరసింహ గార్డెన్స్ లో మండల మహిళా అధ్యక్షురాలు మల్లం అనిత సైదులు గౌడ్ల పిల్లల నూతన పట్టు వస్త్రాల అలంకరణ మహోత్సవానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి, మాజీ జెడ్పీ చైర్మన్లు ఏలిమినేటి సందీప్ రెడ్డి , గుజ్జ దీపికా యుగంధర్ రావు , తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్ కుమార్ , ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ , రాష్ట్ర నాయకులు ఒంటెద్దు నర్సింహ రెడ్డి , చింతల వెంకటేశ్వర్ రెడ్డి, నేవూరి ధర్మేందర్ రెడ్డి , మధర్ డైరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మి నర్సింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రతినిధులు, వారి పీఏ లకు సామాజిక కార్యకర్త నరేశ్ దండు హెచ్చరిక






హైదరాబాద్, జనవరి 5 (నీలగిరి ఎక్స్ ప్రెస్): ప్రజాప్రతినిధుల పర్సనల్ అసిస్టెంట్లు (పీఏలు) తమ ప్రవర్తనను మార్చుకుని బాధ్యతాయుతంగా వ్యవహరించకపోతే, ఆ ప్రభావం ప్రజాస్వామ్య వ్యవస్థపైనే తీవ్రంగా పడుతుందని సామాజిక కార్యకర్త నరేశ్ దండు హెచ్చరించారు. ప్రజల సమస్యలను తేలిగ్గా తీసుకుని, వారిపై అహంకార ధోరణి చూపడం నాయకుల ఇమేజ్‌ను మసకబారుస్తుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

నరేశ్ దండు మాట్లాడుతూ, "నాయకులు సంవత్సరాల తరబడి కష్టపడి సంపాదించిన పేరు కొంత మంది పీఏల నిర్లక్ష్య ధోరణితో నాశనమవుతోంది. ప్రజలు తమ సమస్యలతో నాయకులను కలిసేందుకు వచ్చినప్పుడు, పీఏల ప్రవర్తన దారుణంగా ఉండటం వల్ల ప్రజల ఆగ్రహానికి గురవుతున్నారు. ఇది ఒక్క వ్యక్తి సమస్య కాదు, ప్రజాస్వామ్య వ్యవస్థపైనే నెగెటివ్ ప్రభావం చూపే విషయం," అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. "నాయకుల పీఏలు తమ దరిదాపుల్లో వచ్చే ప్రతి వ్యక్తిని గౌరవంగా చూడడం, వారి సమస్యలను సానుకూలంగా పరిష్కరించడం అవసరం. పీఏలు తమ బాధ్యతను సరిగా నిర్వర్తించకపోతే, ప్రజల నమ్మకం కోల్పోతారు. ఈ నమ్మకం కోల్పోవడం నేతల పతనానికి కారణమవుతుంది," అని నరేశ్



నరేశ్ దండు

వ్యాఖ్యానించారు. 'పీఏలు మీ నాయకులకు జీతగాళ్లు, కానీ మీ నాయకులు ప్రజలకు సేవకులు. ఈ తేడా ఎప్పటికీ గుర్తుంచుకోవాలి. ప్రజలు లేకుంటే మీ నాయకుల పదవి ఉనికే లేదు. పీఏలు తమ అహంకారాన్ని తగ్గించి, నైతిక విలువలను పాటించాలి. ప్రజల సమస్యలను వినే ధీరత్వం లేకపోతే, అది ప్రజాస్వామ్య నైతికతను దెబ్బతీస్తుంది," అని నరేశ్ హెచ్చరించారు. 'గెలుపు సమయంలో ప్రజలను 'అన్న' అని పిలిచే నాయకులు, విజయానంతరం ప్రజలను 'సార్' అనే పిలిపించడంలో మార్పు రావడం విపరీతమైన అహంకారానికి నిదర్శనం. ప్రజలు మీ వద్దకు రాకపోతే, మీ పాలన కూడా నిలబడదు. పదవులు తాత్కాలికం. ఆ పదవిని గౌరవించాలంటే ప్రజలను గౌరవించాల్సిందే," అని నరేశ్ దండు అభిప్రాయపడ్డారు. 'పదవి ఉన్నప్పుడే ప్రజల పట్ల ప్రవర్తన సవ్యంగా లేకపోతే, పదవి పోయిన తర్వాత ప్రజలే మీను తిరస్కరిస్తారు. పదవిలో ఉన్నప్పుడు ప్రతీ చిన్న విషయం జాగ్రత్తగా చూసుకోవాలి. పీఏల ప్రవర్తన నుంచి లీడర్ల ఇమేజ్ ఎంత బలహీనపడుతుందో గుర్తించాలి," అని నరేశ్ స్పష్టం చేశారు. "మీ నాయకత్వం ప్రజలే నమ్ముకున్న సంపద. ప్రజల సమస్యలను పట్టించుకోవడం మీ కర్తవ్యం. పీఏల నిర్లక్ష్యం మీ పదవికి తీరని నష్టం చేస్తుంది. ప్రజలకు మీరు సేవ చేయకపోతే, మీకు అవసరమైన రోజున వారు మీకు అండగా ఉండరు," అని నరేష్ హెచ్చరించారు. సామాజిక కార్యకర్త నరేశ్ దండు చేసిన ఈ వ్యాఖ్యలు ప్రజల ఆవేదనను ప్రతిబింబిస్తున్నాయి. ప్రజా ప్రతినిధులు తమ పీఏల ప్రవర్తనపై గట్టి పర్యవేక్షణ ఉంచి, ప్రజల సమస్యలను గౌరవప్రదంగా పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# వెంకటేశ్వర స్వామి దేవాలయానికి అంతరాలయ రథం బహూకరణ

-షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు ఆధ్వర్యంలో పూజలు

-అంతరాలయ రథంతో పాటు, ఆలయానికి ప్రత్యేక ద్వారాలు

-ఆకుల వెంకటేష్ గుప్తా అరుణ దంపతుల ఆర్థిక సహకారంతో..

-కీర్తిశేషులు ఆకుల రాఘవేందర్ గుప్తా పేరిట సేవలు

షాద్ నగర్, జనవరి 5(నీలగిరి ఎక్స్ ప్రెస్)

జానంపేట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం అంతరాలయానికి సంబంధించిన రథాన్ని షాద్ నగర్ పట్టణానికి చెందిన భక్తుడు ఆకుల వెంకటేష్ గుప్తా అరుణ దంపతులు అందజేశారు. ఆలయానికి



విలువైన అంతరాలయ రథంతో పాటు ద్వారాలు సొంతంగా సమకూర్చారు. వెంకటేష్ గుప్తా అరుణ దంపతుల కుమారుడు కీర్తిశేషులు రాఘవేందర్ గుప్తా స్మారకార్థం వీటిని సమకూర్చినట్లు మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు తెలిపారు. ఆలయానికి వీటిని బహూకరించడం పట్ల వెంకటేష్ గుప్తా కుటుంబానికి ధన్యవాదాలు తెలిపారు. భగవంతుడి సేవకు మించిన ఆత్మసంతృప్తి మరేది ఉండదని ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బక్కని అన్నారు. కర్ణాటక రాష్ట్రంలోని గంగావతిలో ప్రధాని అదే విధంగా ద్వారాలను టేకుతో ప్రత్యేకంగా తయారు చేయించినట్లు తెలిపారు. వీటితో కళ్యాణం సమయంలో మరింత ఆధ్యాత్మిక శోభ చేకూరుతుందని ఈ సందర్భంగా భక్తులు పలభట్ల బాలరాజు, కో ఆప్షన్ సభ్యులు ఒగ్గుకిషోర్, సాయిశ్వర్ రెడ్డి, భూపాల్ తదితరులు తెలిపారు..


# ద్విచక్ర వాహనం ఢీకొని యువకుడికి తలకు తీవ్ర గాయాలు

చెన్నారావుపేట,05జనవరి(నీలగిరి ఎక్స్ ప్రెస్)

నెక్కొండ నర్సంపేట రహదారి మధ్యలో నూతన దాబా సమీపంలో బీరవెల్లి నవీన్ అనే వ్యక్తి వరంగల్ నుంచి గాజుల గట్టుకు వెళ్తుండగా ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం మరో ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో పక్కన ఉన్న కల్వర్టును ఢీకొని నవీన్ అనే వ్యక్తికి తలకు తీవ్రమైన గాయాలు అయ్యాయి. ప్రమాదం జరిగిన సంఘటన స్థలంలో ఉన్న వారు 108 అంబులెన్సుకు సమాచారం ఇవ్వగా చెన్నారావుపేట మండలంలోని 108 హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని నవీన్ అనే వ్యక్తికి ప్రథమ చికిత్స చేసి అతని దగ్గర



ఉన్న విలువైన ఆభరణాలు డబ్బులు 4 లక్షల రూపాయలు నగదు, బంగారం స్వాధీనం చేసుకొని భద్రపరిచి క్షతగాత్రుడిని నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఆసుపత్రికి చేరుకున్న అనంతరం క్షతగాత్రుడి బంధువులు,అతని భార్యకు డాక్టర్ సమక్షంలో నాలుగు లక్షల రూపాయలు నగదు, బంగారం అందజేశారు.ఈ సందర్భంగా 108 సిబ్బంది,ఈఎంటి రాజేంద్రప్రసాద్ పైలెట్ నాగరాజు ను నవీన్ బంధువులు అభినందించారు.




## షాహిద్ కపూర్ 'దేవా' టీజర్ రిలీజ్

పూజ హెగ్దే, పావేల్ గులాటి తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రలో నటిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం జనవరి 31న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. టీజర్ చూస్తుంటే.. షాహిద్ రూత్‌లెస్ పోలీస్‌గా అలరించబోతున్నట్లు తెలుస్తుంది. కాగా ఈ టీజర్‌ను మీరు చూసేయండి. బాలీవుడ్ నటుడు షాహిద్ కపూర్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం దేవా . బిగ్ బీ అమితాబ్ బచ్చన్ దేవా సినిమాను ప్రేరణగా తీసుకుని ఈ చిత్రం రూపొందుతుండగా.. మలయాళ దర్శకుడు రోషన్ ఆండ్రోస్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు.

## సినిమాలు చేయకుండా సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్న సామ్



సమంత ఎక్కడుంటే అక్కడ సంచలనమే. కొన్నేళ్ళ కింది వరకు సౌత్‌తో సెన్సేషన్స్ క్రియేట్ చేసిన ఈ భామ.. ఇప్పుడు బాలీవుడ్‌లో అదే పని చేస్తున్నారు. చేసింది రెండు సిరీస్‌లే అయినా.. అక్కడి టాప్ హీరోయిన్లకి సైతం చెమటలు పట్టిస్తుంది. పనిలో పనిగా తన పర్ఫార్మెన్స్ ప్లస్ గ్లామర్ షోతో సోషల్ మీడియాను షేక్ చేస్తున్నారు ఈ భామ. ఈ మధ్యే విడుదలైన సిటాడెల్ సిరీస్ రివ్యూస్‌తో పని లేకుండా వ్యూస్ పరంగా దూసుకుపోతుంది. దానికి మెయిన్ రీజన్ సమంత.

ఈ సిరీస్‌లో ఆమె యాక్షన్ సీక్వెన్సులు ఏ రేంజ్‌లో చేసారో.. బోల్డ్ షోలోనూ రెచ్చిపోయారుమరీ ముఖ్యంగా సమంత, వరుణ్ ధావన్ లిప్ లాక్ సీన్స్‌తో సోషల్ మీడియా తగలబడింది ఆ మధ్య. దానికి తోడు యాక్షన్ సీన్స్ అదే రేంజ్‌లో హైలైట్ అయ్యాయి. సిటాడెల్ తర్వాత సమంత పేరు బాలీవుడ్‌లో మరింత మార్మోగుతుంది. ఈ సిరీస్ తర్వాత సినిమా ఆఫర్స్ వస్తున్నా.. అమ్మడి చూపు మాత్రం కేవలం వెబ్ సిరీస్‌లపైనే ఉంది. రాజ్ డిజే ప్రొడక్షన్‌లోనే రక్త బ్రహ్మాండ్‌లో స్యామ్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఇటు యాక్షన్.. అటు గ్లామర్‌తో ముంబై మొత్తాన్ని గుప్పిట్లో పెట్టుకుంటున్నారు సమంత. సినిమాలు చేసినా చేయకపోయినా సమంత మాత్రం ఎప్పుడూ ట్రెండింగ్‌లోనూ ఉంటూ వస్తున్నారు. ఇప్పుడు కూడా ట్విట్టర్ అంతా స్యామ్ పేరే వినిపిస్తుంది. ఆమె ఒక్క ఫోటో పెట్టినా.. ఒక్క పోస్ట్ పెట్టినా రోజంతా ట్రెండింగ్ అవుతూనే ఉంటారు. సమంతకు ఉన్న క్రేజ్‌కు ఇది నిదర్శనం.

## హాట్ లుక్‌లో పొలిమేర నటి కామాక్షి భాస్కర్ల..

### ట్రెండింగ్‌లో స్టిల్స్

పొలిమేర ప్రాంఛైజీతో నటిగా సూపర్ పాపులారిటీ తెచ్చుకుంది హైదరాబాదీ ముద్దుగుమ్మ కామాక్షి భాస్కర్ల . ఈ భామ విరూపాక్ష, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్, రౌడీ బాయ్స్, ఓం భీమ్ బుష్ సినిమాలతో మంచి పాపులారిటీ సంపాదించుకుంది. 'సైతాన్' వెబ్‌సిరీస్‌లో బోల్డ్‌గా నటించి టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచిన ఈ భామ బోల్డ్ క్యారెక్టర్లు చేయడానికి రెడీ. అమాయక పాత్ర అయినా, బోల్డ్ క్యారెక్టర్ అయినా నటికి ఒకటేనని.. కథానుగుణంగా పాత్ర ఉంటుందంటూ దర్శకనిర్మాతల దృష్టిని తనవైపునకు తిప్పుకుంటోంది. పర్‌ఫార్మెన్స్ ఓరియెంటెడ్ పాత్రలు చేస్తూ నటిగా తనను తాను నిరూపించుకునే ప్రయత్నంలో ఉన్న ఈ భామ తాజాగా హాట్ లుక్‌లో కనిపిస్తూ కుర్రకారుకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. మోడ్రన్ వేర్‌లో హొయలుపోతూ కెమెరాకు స్టన్నింగ్ ఫోజులిచ్చింది. ఈ ఫొటోలు నెటిజన్లను కట్టిపడేస్తున్నాయి.





## బాలీవుడ్ ఇండస్ట్రీలో సత్తా చాటుతున్న రష్మిక..

హీరోయిన్ రష్మికా మందన్నా గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఈ బ్యూటీ కెరీర్ లో రానున్న తొలి హారర్ మూవీ థామా. ఈ సినిమాలో ఆయుష్మాన్ ఖురానా హీరోగా నటిస్తున్నారు. హారర్ మూవీ వంజ్య హిట్ కొట్టిన దర్శకుడు ఆదిత్యా సర్పోత్తా సినిమాకు దర్శకుడు. ఇబాలీవుడ్ నిర్మాత దినేష్ విజన్ నిర్మిస్తున్న ఈసినిమా గతేడాది విడుదలైంది. తొలి షెడ్యూల్ ను ముంబైలో జరిపారు. సెకండ్ షెడ్యూల్ ను గతేడాది విడుదలైంది. తొలి షెడ్యూలన్ ముంబైలో జరిపారు. ఇప్పుడు సెకండ్ షెడ్యూల్ మళ్లీ స్టార్ట్ చేస్తున్నారు. థామా చిత్రీకరణ కోసం ఢిల్లీ వెళ్తున్నట్లు ఇన్ స్టా వేదికగా షేర్ చేశారు ఆయుష్మాన్ ఖురానా. ఇక మొన్నటి వరకు న్యూఇయర్ వేడుకలలో బిజీగా ఉన్న రష్మిక.. ఇప్పుడు ఢిల్లీ వెళ్లనున్నట్లు తెలుస్తోంది. మరోవైపు బాలీవుడ్ స్టార్ సల్మాన్ ఖాన్ తో సికిందర్ సినిమాలో నటిస్తుంది. కొన్ని నెలలుగా ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. ఈ మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. అలాగే విక్కీ కౌశల్ తో ఛావా చిత్రంలో నటిస్తుంది. సికందర్ సినిమా ఈ ఏడాది ఈద్ కు.. ఛావా మూవీ ఫిబ్రవరిలో విడుదల కానున్నాయి. అలాగే హిందీలో రష్మిక నటించిన మూడు చిత్రాలు రిలీజ్ కానున్నాయి.

## బాలకృష్ణ 'డాకు మహారాజ్' ట్రైలర్ రిలీజ్




నందమూరి బాలకృష్ణ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం డాకు మహారాజ్ . వాల్తేరు వీరయ్యతో గతేడాది బ్లాక్ బస్టర్ అందుకున్న బాబీ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ సినిమా సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ ట్రైలర్‌లో బాలయ్య డాకు మహారాజ్ పాత్రతో పాటు నానాజీ అనే డ్యూయల్ రోల్‌లో కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. ఫుల్ యాక్షన్ వోల్టేజీతో ఉన్న ఈ ట్రైలర్ చూస్తుంటే బాలయ్య మరో హిట్ కొట్టబోతున్నాడని తెలుస్తుంది.